# అడ్వెంచర్

## వెన్న జగదీష్

ఈ రోజు లేచిన ఘడియ విశేషమేమోగాని నాకీ అనుభవం ఎదురై వొంటి నిండా గాయాలతో, కట్లతో మంచమెక్కాను. లేకుంటే రోజు ఈపాటికి క్లబ్బులో టి. టి. ప్రాక్టీసు చేసుకునేవాడ్ని. అప్పుడే వీళ్లందరికి ఎలా తెలిసిందో? మధ్యాహ్నం నుండి ఒక్కొక్కరొచ్చి పరామర్శించి వెళ్తున్నారు.

జరిగింది చెబితే, విని జాలి పడాల్సింది పోయి, భలే పని చేశావ్రా! అంటూ అదేదో హాస్య కథ విన్నట్లుగా పళ్లికిలించటం నాకు మరీ చిర్రెత్తుకొచ్చింది. అసలు చెప్పుకోవాలంటేనే మహా సిగ్గుగా వుంది కాని, ఏం చేస్తాం? అడుగుతుంటే చెప్పక తప్పుతుందా?

ఛ! మిగతా అందరిలా నేనూ గమ్మున వుంటే సరిపోయేది. కళ్లెదుట అన్యాయం జరుగుతుందేయని తొందరపడి తలదూర్చి నందుకు ప్రతిఫలం ఇలా ఏడ్చింది. ఐనా నేనేమైన తప్పుడు పని చేయబోయి తన్నులు తిన్నానా? నాకీ రోజు ఇది రాసిపెట్టి వుంది కాబట్టి వ్యవహారం బెడిసికొట్టి దేహశుద్ధి జరిగింది.

లేని ఓపిక తెచ్చిపెట్టుకుని టీ కాచుకుందామని స్టౌ వెలిగించాను. కిటికీలో నుండి అప్పుడే ఎంకన్నగాడు స్కూటరు పార్కు చేసి, గేటు తోసుకుని లోనికి రావటం కంటబడింది. ఎంకన్న అంటే నా కొలీగ్. నాకున్న మంచి మిత్రులలో ఒకడు. అసలు పేరు వెంకటేశ్వరరావు. నేను ముద్దుగా వాడికి పెట్టుకున్న నిక్‌నేమ్ 'ఎంకన్న'. ఈ మధ్య వాడికి కథల పిచ్చి పట్టుకుంది. ఈ రెండు నెలల్లో కనీసం పదికి పైగా కథలు వ్రాసి వివిధ పత్రికలకు పంపించాడు. కాని ఇంతవరకు ఒక్క కథ కూడా ప్రచురించబడలేదు. ఎడిటర్లను కలవాలంటూ మూడు, నాలుగుసార్లు నా ప్రయాణ ఖర్చులు భరించి కూడా తీసుకెళ్లాడు. మా వాడి కథలన్నీ చదివి, కథ బాగున్నా శైలీ కుదరలేదని, ఇంకాస్త ఇంప్రూవ్ చేసి రాసుకురమ్మని కొందరంటే, అసలు తీసుకున్న సబ్జెక్ట్‌లో ఏమాత్రం పసలేదని మరికొందరు ప్రచురణకు నిరాకరించారు. ఇక అప్పటి నుండి వాడి కథలు తిరుగుముఖం పట్టినప్పుడల్లా మేం వాడ్ని తెగ ఏడ్పిస్తుంటాము. ఇప్పుడు నన్నేడిపించటానికి వాడికిది మంచి అవకాశంగా దొరికింది కాబోలు.

"రా నాన్న! రా! నువ్వొక్కడివే మిగిలిపోయావు, ఇంకా రాలేదేమిట్రా అని చూస్తున్నాను". వ్యంగ్యంగా అన్నాను.

"అదేంట్రా! అలాగంటావు. ఏదో అడ్వెంచర్ చేసి, భంగపడ్డావని తెలిసి, మిత్రుడివి కదా పరామర్శించి వెళ్దామని వచ్చాను".

"అడ్వెంచరా? పాడా! అంతా నా తలరాత".

"అసలేం జరిగింది? ఎలా జరిగింది? కాస్త వివరంగా చెప్పు".

"చెప్తాను. చెప్పక చస్తానా! నువ్వడిగినపుడు. నీ వంతు కూడా పూర్తి చేస్తే నీతో ఈ రోజుకు డజనుమంది పూర్తవుతారం"టూ చెప్పడం మొదలెట్టాను.

★ ★ ★

బస్సు వెనుక భాగం దేనినో 'ఢీ' కొన్నట్లు 'ఫట్' మన్న శబ్దంతో గట్టిగా ఒక్క కుదుపు నివ్వడంతో కళ్ళు తెరిచి చూశాను. డ్రైవరుతో సహా బస్సులోని మిగతా ప్రయాణీకులంతా కిటికీలగుండా వెనక్కి తొంగి చూడటం కన్పించింది. అప్పటికే బస్సు ఊరి పొలిమేరల్లోకొచ్చేసింది.

ఏం జరిగిందబ్బా? అనుకుని నేనూ ఆ వంక చూశాను. ఓ ఫర్లాంగు దూరం వెనకాల రెండు రోడ్ల కూడలివద్ద రోడ్డుమీద ఒక మోటారు సైకిలు అడ్డంగా పడివుంటే, దాని ప్రక్కన ఒక వ్యక్తి బోర్లా పడి వున్నాడు. రోడ్డు దిగువలో సైకిల్‌వాలా అప్పుడే లేచి దుమ్ము కొట్టిన తన బట్టల్ని దులుపుకుంటూ సైకిల్ ఎత్తే ప్రయత్నంలో వున్నాడు.

డ్రైవరు బస్సు వేగం తగ్గించి, "వాళ్ళు మన బస్సును కాని ఢీ కొనలేదుగదా!" అని బస్సులో వెనుక సీట్లలో కూర్చున్న వారి నడిగారు.

"అబ్బే అదేం లేదు. ఆ మోటారు సైక్లిస్టు సైకిల్‌వాలా ఒకరి నొకరు గుద్దుకుని పడిపోయారంతే. మన బస్సు ఎవర్నీ ఢీ కొనలేదు."

వారి సమాధానం విని డ్రైవరు సంతృప్తి చెంది బస్సు వేగం పెంచడానికి ఉద్యుక్తుడయ్యాడు. నా కెందుకో అనుమానమొచ్చి, ఆ మోటారు సైక్లిస్టును తదేకంగా గమనిస్తే అతనిలో కించిత్తు కూడా చలనం లేకపోవటం కన్పించింది. ఎందుకైనా మంచిది దిగి చూసొద్దామని డ్రైవర్ని బస్సు కాస్త పక్కకు తీసుకుని ఆపు చేయమని కోరాను.

చూసివద్దామని ధైర్యంగా బస్సు ఆపు చేయించానే గాని తీరా బస్సు దిగి అంతా ముందు కెళితే నేను మాత్రం ధైర్యం

చాలక రోడ్డు చివరినుండే దృష్టి సారించాను. ఆ మోటారు సైక్లిస్టు అప్పటికే మరణించాడు. అప్పటి వరకు సైకిల్‌వాలా బాగానే వున్నవాడల్లా మేమంతా బస్సు దిగిరావటం చూచి, కుంటడం మొదలు పెట్టాడు. ఆ సైకిల్ వాలాను వివరాలు అడిగితే, ఆ మోటారు సైక్లిస్టు వేగంగా మలుపు తిరిగి తన సైకిల్‌ను 'ఢీ' కొన్నాడని, అంతా మోటారు సైక్లిస్టుదే తప్పయినట్లు వివరించాడు.

ఇక చేసేదేమి లేక ఆలస్య మవుతున్నదని మేమంతా బస్సు ఎక్కడానికి ముందుకు కదిలాము. అంతలోకే ఎక్కడ నుండి వచ్చారో గాని పది మంది దాక డ్రైవరు మీద పడి బూతులు తిడుతూ కొట్టడం మొదలు పెట్టారు. నేను పరుగెత్తుకెళ్ళి వారి మధ్యలో దూరి కొట్టకుండా అడ్డుపడ్డాను.

"అసలెందుకు డ్రైవర్ని కొడుతున్నారు? ఇందులో ఆయన పొరపాటేమీ లేదు. ఆ సైక్లిస్టు, మోటారు సైక్లిస్టు ఒకరినొకరు గుద్దుకుని పడ్డారంతే కాని, మా బస్సేమీ వారిని 'ఢీ' కొనలేద"ని వాదించాను. దానికి వారు మరింత కోపంతో నా చొక్కా కాలరు పట్టుకుని బరబరా నన్ను లాక్కెళ్ళారు, ఆ శవం పడున్న చోటికి.

"నీకు కళ్ళు సరిగ్గా కనబడు తున్నాయా? అటు చూడు! బస్సేమీ 'ఢీ' కొన లేదన్నావ్‌గా!" దబాయించారు.

అప్పుడు చూసాను క్షుణ్ణంగా, హతుడు ధరించిన తెల్లటి ప్యాంటు మీద నల్లగా టైరు మరకలు అస్పష్టంగా కన్పిస్తున్నాయి. బస్సు వెనుక చక్రం అతడి వీపు మీదుగా తలపై నుండి జారిపోయింది. తల పగిలి టమాటా చిట్లినట్టుగా మెదడు ముక్కలు, ముక్కలుగా పడివుంది రోడ్డుమీద. నా కళ్ళు ఆ సైకిల్ వాలా కొరకు వెతికాయి. వాడెప్పుడో చల్లగా జారుకున్నాడు.



# దంతారోగ్య క్విజ్ (2)

1. పల్లుతోము కోవడానికి వుపయోగించుకొనే అతి సాధారణ పదార్థం.

(ఎ) బొగ్గుపొడి (బి) ఇటుక పొడి (సి) పిడక పొడి (కాల్చిన)

2. పైసా ఖర్చుకాని టూత్ బ్రష్.

(ఎ) ఏంగ్యులార్ బ్రష్ (బి) ట్రైగార్డ్ బ్రష్ (సి) మెత్తగా నమిలిన పంటి పుల్ల.

3. ప్రతి యింట్లోనూ లభించే మౌత్ వాష్.

(ఎ) ఉప్పు కలిపిన నీళ్ళు (బి) క్లోరోహెక్సిడెన్ (సి) డెట్టాలిన్.

4. ఈ దురలవాటు వల్ల పల్లల్లోనే కాదు, దౌడలలో కూడ మార్పు వస్తుంధి.

(ఎ) గోళ్ళు కొరకడం (బి) బొటన వ్రేలు చీకడం (సి) దుస్తులు నమలడం.

5. చిన్నగా వుండే దవుడను యిలా పిలుస్తారు.

(ఎ) మైక్రోగ్నాథియా (బి) మేక్రోగ్నాథియా (సి) ఎగ్నాథియా.

6. పంటి గట్టితనానికి వుపయోగపడే, వుచితంగా లభించు, ప్రకృతి సిద్ధమైన విటమిన్.

(ఎ) విటమిన్- సి (బి) విటమిన్- బి (సి) విటమిన్- డి.

7. ఈ విటమిను లోపిస్తే, పంటి చిగుళ్ళు వాచి, రక్తం వస్తుంది.

(ఎ) విటమిన్- బి12 (బి) విటమిన్- సి (సి) విటమిన్- కె.

8. పుట్టుకతోనే పల్లుండడాన్ని యీ విధంగా పిలుస్తారు.

(ఎ) ప్రి- డెసిడ్యుయస్ టీత్ (బి) మిల్క్ టీత్ (సి) ప్రయిమరి టీత్.

9. ఆమ్లాలవల్ల పన్ను కరిగి పోవడాన్ని యీ విధంగా పిలుస్తారు.

(ఎ)అట్రిషన్ (బి) అబ్రేషన్ (సి) ఇరోసన్.

10. మానవ జీవిత కాలంలో సాధారణంగా ఎన్ని రకాల పల్లు చూడగలుగుతాం.

(ఎ) మూడు రకాలు (బి) రెండు రకాలు (సి) ఒకే రకం.

– డా. కె. ఎల్. వి. ప్రసాద్

జవాబులు:-

1. (సి)
2. (సి)
3. (ఎ)
4. (బి)
5. (ఎ)
6. (సి)
7. (బి)
8. (ఎ)
9. (సి)
10. (బి)

# అడ్వెంచర్

ఈ లోగా ఇదే మంచి అవకాశ మనుకుని డ్రైవరు, అందరి కళ్ళు కప్పి పోలీసు స్టేషను వైపు పరుగు లంకించుకున్నాడు. ఇక వెంటపడి తరిమినా, వాడ్ని పట్టుకోలేమని తెలుసుకున్న ఆ పది మంది రెచ్చిపోయిన కోపంతో నాపై బడ్డారు. నా మూలంగానే డ్రైవరు తప్పించుకుని పారిపోయాడని. ఒకే ఒక్క నిముషంలో కనీసం ఓ పాతిక చేతులయినా నా వొంటి మీద నాట్యం చేసి వుంటాయి. వాళ్ళ ఆవేశం తగ్గే వరకు నా వొళ్ళు హూనం చేసి ఎక్కడి వారక్కడ తప్పుకున్నారు. వాళ్ళు వెళ్ళిన కొన్ని నిముషాలకు నా కళ్ళ చుట్టూ ఏర్పడిన చీకటి వలయాలు తొలిగిపోయి, బలాన్నంతా కాళ్ళలోకి కూడదీసుకుని ఇంటి ముఖంపట్టాను.

ప్రైవేటు నర్సింగ్ హోంలో టి. టి ఇంజక్షను చేయించుకుని, కట్టు కట్టించుకుని ఉసూరు మంటూ మంచంలో కూలబడ్డాను. ఇక ఆ రోజుకు వంట ప్రయత్నానికి స్వస్తి చెప్పి, ఆక్సిడెంటు తాలూకు దృశ్యాలు కళ్ళముందు కదులూ వుంటే నీరసంతో కళ్ళు మూసుకున్నాను.

★ ★ ★ ★ ★ ★

చప్పటం పూర్త్యయ్యిందో లేదో, "మరి నే వస్తాన్రా!" అంటూ కుర్చీ లోంచి లేచాడు ఎంకన్న.

"వెల్దువు గాని! ఏమా తొందర!"

"కాస్త అర్జంటు పనుందిరా! అందుకే.....!"

"ఇప్పటి వరకు తాపీగానే కూర్చున్నావు గదరా! ఇంతలోకే అంత కొంప లంటుకు పోయే పనేమి గుర్తుకొచ్చింది నీకు?"

"మరేం లేదురా? ఈ రోజు పత్రికలో చదివాను, "ఉగాది మినీ కథల పోటీ" ప్రకటన. ఇంకా రెండు రోజుల వ్యవధి మాత్రమే వుంది, కథలు పంపించడానికి. వస్తాను! బై" అంటూ బయట పడ్డాడు.

○